



# ప్రగతిబాటలో ఒక ఏడాది !

## ప్రతి పథకం మీ కోసం...
## ప్రతి అడుగు మీ కోసం...



# ముఖ్యమంత్రి తీసుకున్న నూతన నిర్ణయాలు

## రచ్చబండ మొదటి విడత

రచ్చబండలో ప్రాధాన్యత కలిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఒకే వేదికపై లబ్ధిదారులకు అందేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డికి దక్కుతుంది. సంక్షేమ ఫలాలను సక్రమంగా అందుకోగలమన్న విశ్వాసం లబ్ధిదారుల్లో కల్పించిన ఘనత రచ్చబండ కార్యక్రమానికి దక్కుతుంది.

- ప్రయోజనం పొందే మొత్తం కుటుంబాలు 26 లక్షలు + 6.5 లక్షల స్వయం సహాయక బృందాలు
- ప్రతిపాదిత మొత్తం వ్యయం రూ. 2,500 కోట్లు
- పంపిణీ చేసిన రేషన్ కార్డులు 6 లక్షలు
- పంపిణీ చేసిన పింఛన్లు 3 లక్షలు
- పంపిణీ చేసిన గృహాలు 4.7 లక్షలు

## రచ్చబండ రెండవ విడత

- ప్రయోజనం పొందే మొత్తం కుటుంబాలు : 35 లక్షలు
- రు. 210 కోట్ల వ్యయంతో 24 లక్షల రేషన్ కార్డులు మొత్తం 2.25 కోట్ల తెల్ల రేషన్ కార్డులున్నవారికి నవంబర్ నుంచి రూపాయికే కిలో బియ్యం లభ్యం.
- రు. 140 కోట్ల వ్యయంతో 5 లక్షల పింఛన్లు
- రు. 3,150 కోట్ల వ్యయంతో 6 లక్షల గృహాలు

## ఇందిరమ్మ

- గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించే ఇళ్లకు రూ.31 వేల నుండి రూ.45 వేలకు, పట్టణ ప్రాంతాల్లో రూ.43 వేల నుండి రూ.55 వేలకు ఆర్థిక  సహాయం పెంపు.
- ఇళ్లు పూర్తి చేయటానికి ఎస్.సి., ఎస్.టి. లబ్ధిదారులకు గ్రామీణ ప్రాంతాల్లో 20 వేలు, పట్టణ ప్రాంతాల్లో 30 వేలు ఆర్థిక సాయం అందిస్తారు.
- ఎస్సీ, ఎస్టీలకు గ్రామీణప్రాంతాల్లో మొత్తం 6 వేలు, పట్టణ ప్రాంతాల్లో 85 వేల రూపాయాలతో ఇళ్లు నిర్మిస్తారు.

## విద్య

### విద్యాపక్షోత్సవాల సందర్భంగా చేపట్టిన కార్యక్రమాలు

**(ఎ) బాలల ప్రయోజనాలు**

- 52,53,667జతల యూనిఫారంల పంపిణీ రూ.105.00కోట్లు
- ఒకటి నుండి పదవ తరగతి విద్యార్థులకు 5.35 కోట్ల జాతీయ పాఠ్య పుస్తకాల పంపిణీ రూ. 80.25 కోట్లు

**(బి) ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధి**

- ఆర్.ఎమ్.ఎస్.ఏ. కింద 1000 ఉన్నత పాఠశాల భవనాల ప్రారంభం, అంచనా వ్యయం రూ. 313.10 కోట్లు.
- ఆర్.ఎమ్.ఎస్.ఏ. కింద 500 ఉన్నత పాఠశాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన, వ్యయం రూ. 156.50 కోట్లు
- 355 ఆదర్శ పాఠశాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన (ఒక్కొక్కటి రూ.3.02 కోట్ల చొ॥న) రూ. 1072.10 కోట్లు

- ఎస్.ఎస్.ఏ. కింద 3569 అదనపు తరగతి గదుల ప్రారంభం (ఒక్కొక్కటి రూ. 4.00లక్షల చొ॥న) రూ. 142.50 కోట్లు
- ఎస్.ఎస్.ఏ. కింద 5150 అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన, ఖర్చు రూ. 262.95 కోట్లు
- 75 కస్తుర్బా గాంధీ బాలికా విద్యా భవనాల ప్రారంభం (ఒక్కొక్కటి రూ. 50.88లక్షల చొ॥న) రూ. 38.16 కోట్లు
- 209 కస్తుర్బా గాంధీ బాలికా విద్యా భవనాల నిర్మాణానికి శంకుస్థాపన (ఒక్కొక్కటి రూ. 1.25కోట్ల చొ॥న) రూ. 261.25కోట్లు

## రుణ అర్హత కార్డులు

- సుమారు 26 లక్షల మంది సాగురైతులు ఉన్న మన రాష్ట్రంలో దశలవారీగా వారికి రుణఅర్హత కార్డులు జారీచేస్తున్నారు.

## ఉపాధి హామీ

ఈ ఏడాది 8,250 కోట్ల రూపాయలుమంజూరు చేయడం విశేషం. వేతనాలు 100 రూపాయలు నుంచి 121 రూపాయలకు, పని దినాలు 100 నుంచి 125 వరకు పెంచిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రిదే. రానున్న మూడేళ్లలో పథకం కింద 100 కోట్ల మొక్కలు పెంచాలన్న నిర్ణయం. 18 జిల్లాల్లో 210కోట్లతో భూగర్భజల పరీక్ష కేంద్రం ఏర్పాటు.

## ఇందిర జలప్రభ

- ఇందిర జలప్రభ కింద రూ. 1600కోట్లతో ఎస్సీ, ఎస్టీలకు చెందిన 10 లక్షల ఎకరాల భూములకు లక్ష బోర్లు, డ్రిప్ సౌకర్యం ద్వారా సాగునీరు అందించే కార్యక్రమం త్వరలో ప్రారంభం కానుంది.

- ఈ పథకం కింద 5 లక్షల కుటుంబాలను పేదరికం నుంచి బయటకు విముక్తి కలిగించాలన్నదే లక్ష్యం.

## ఆరోగ్యం

- '108', '104' ఆరోగ్య సేవా పథకాలను పటిష్టం చేయడం.
- ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 225 అసిస్టెంట్ ప్రొఫెసర్స్, 1692 స్టాఫ్ నర్స్‌ల నియామకం. ఇంకొక 600 మంది స్టాఫ్ నర్స్‌లు, 520 ఆయుష్ మెడికల్ ఆఫీసర్స్, 980 ఫార్మసిస్ట్, ల్యాబ్ అసిస్టెంట్‌లను నియామకాలు.
- ప్రాథమిక ఆరోగ్య రంగాన్ని పటిష్టం చేయడానికి కొత్తగా 360 కమ్యూనిటీ హెల్త్ మరియు న్యూట్రిషన్ ఆఫీసర్స్‌ను నియామకం. రూ.96 కోట్ల ఖర్చుతో 114 పిహెచ్‌సి భవనాలు, 50 సబ్ సెంటర్ భవనాలు, 100 సి.హెచ్.ఎన్.ఓ మంజూరు.
- రూ.46 కోట్ల ఖర్చుతో వరంగల్, నీలోఫర్, పెట్లబర్జ్, నెల్లూరు, తిరుపతి ఆసుపత్రులలో అత్యున్నత ప్రమాణాలతో మాతా సంక్షేమ కేంద్రాల ఏర్పాటు అమలు.
- ఉస్మానియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణానికి రూ.200 కోట్లు మంజూరు.
- 59 పిహెచ్‌సిలు, 133 సబ్ సెంటర్లకు భవన నిర్మాణాలకోసం రూ.35.57 కోట్లు మంజూరు.
- శిశు మరణాలు తగ్గించడానికి, ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను పటిష్టపరచడానికి ప్రణాళికా సంఘం సహకారంతో రూ.1331 కోట్లతో పలు పథకాలు అమలు.

- ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ఉచితంగా అన్నిరకాల మందులు రోగులకు అందించడానికి ఒక పథకాన్ని సిద్ధం చేయడం జరిగింది. ప్రయోగాత్మకంగా అదిలాబాద్, శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాలో ఈ పథకాన్ని అమలుచేస్తారు.
- ఎన్.ఆర్.హెచ్.ఎమ్ రాష్ట్ర వాటా రూ.144 కోట్లు విడుదల.

## వ్యవసాయం

- ఈ ఖరీఫ్‌లో 89.80 లక్షల హెక్టార్లలో 122.85లక్షల టన్నుల దిగుబడిని సాధించేందుకు ప్రణాళిక.
- కొత్త పంట మీద ఇన్‌పుట్ సబ్సిడీ హెక్టారుకు రూ.4,500 నుండి రూ. 6,000కు పెంపు.
- వరికి మద్దతు ధరను క్వింటాలుకు రూ.200 వరకు పెంచేందుకు, 25 లక్షల టన్నుల ధాన్యం ఎగుమతికి అనుమతినిచ్చేందుకు, 25 లక్షల టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన గిడ్డంగుల నిర్మాణ అనుమతికి ప్రధాని మంత్రిని కోరడం జరిగింది.
- ప్రభుత్వ ఏజన్సీలు, మిల్లర్ల ద్వారా 60 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలుచేయించేందుకు మూడు దశాబ్దాల తర్వాతమొట్టమొదటి సారిగా రాష్ట్ర ప్రభుత్వంచర్యలు తీసుకుంది.
- పొగాకు రైతుల మార్కెట్ జోక్యానికి సంబంధించి రైతు సహకార సంఘాలకు రూ.20 కోట్లు మంజూరు.

## రైతులకు వడ్డీలేని రుణాలు

రైతులకు ఒక లక్ష రూపాయల వరకూ వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుంది. ఈ నిర్ణయం రైతు ఇంట సంతోషాన్నీ కలిగిస్తుందనడంలో అతిశయోక్తి లేదు. రాష్ట్ర వ్యాప్తంగా 95 లక్షల

మందిరైతులకు ఈ ప్రయోజనం అందుతుంది. దేశంలోనే తొలిసారిగా రైతులకు వడ్డీ లేని రుణ పథకాని ప్రకటించిన ప్రభుత్వం మనదే కావటం విశేషం.

## జలయజ్ఞం

- 31.05.2011 నాటికి భారీ మరియు మధ్య తరహా ప్రాజెక్టుల కింద 20 లక్షల ఎకరాలకు ఇరిగేషన్‌పొటెన్సియల్ ఏర్పాటయింది.
- వచ్చే మూడేళ్ళలో 48 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి 30 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు అందించేందుకు కృషి.
- ఇందిరా సాగర్ పోలవరం మరియు డా॥ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత–చేవెళ్ళ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం సహాయంతో జాతీయ హోదా కల్పించటానికి కృషి.
- కొత్తగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులలో 2 ప్రాజెక్టుల నుండి1100 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి చర్యలు.

## విద్యుత్

- పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని 2770 మె.వా. గ్యాస్ ఆధారతప్లాంట్స్‌ను వినియోగంలోకి తెచ్చాం.
- అదేమాదిరి 2016–17 నాటికి ఎపిజెన్‌కో ద్వారా 19,626 మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నాము.
- పరిశ్రమలకు యూనిట్‌కు 75 పైసలు ప్రోత్సాహకంగా ఇవ్వడం జరుగుతున్నది.

## పరిశ్రమలు

- ఇటీవల చిత్తూరు జిల్లా మన్నవరం వద్ద రూ.6 వేల కోట్లతో ఎన్.టి.పి.సి–బి.హెచ్.ఇ.ఎల్ పవర్ ప్లాంట్ ఎక్విప్

మెంట్‌ఫ్యాక్టరి,రూ.1000కోట్లతో టాటాకంపెనీస్ ఎరోస్పెస్ జాయింట్ వెంచర్స్ మూడు, ఆదిభట్ల దగ్గర హెలికాప్టర్ కేబిన్‌ల తయారీ, రూ.2,800కోట్లతో విశాఖ జిల్లాలో Brighton Energy Ltd., Heavy Machinery విభాగాల తయారీ ప్లాంటు, ఏటా లక్ష యూనిట్ల తయారీ సామర్థ్యంతో మెదక్ జిల్లాలో మహేంద్ర మరియు మహేంద్ర ట్రాక్టర్ యూనిట్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు రాష్ట్రంలో ప్రారంభమయ్యాయి.

- ఏ.పి పెట్రోలియం కెమికల్స్ మరియు పెట్రోకెమికల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ విశాఖ నుండి కాకినాడ వరకు రూపుదిదుకుంటోంది.
- ఐ.టి / ఐ.టి.ఇ.ఎస్ ఎగుమతుల్లో రాష్ట్ర ఎగుమతులు 15 శాతం. వచ్చే ఏడాది రూ.36 వేల కోట్ల ఎగుమతులు సాధించాలని లక్ష్యం.
- 2011-12 ఆర్థిక సంవత్సరంలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యం.

## మౌలిక సదుపాయాలు

- 2014 నాటికి రాష్ట్రంలో 4 లక్షల ఇళ్ళకు పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా చేయాలని నిర్ణయం. వీటిలో హైదరాబాద్, విజయవాడ, కాకినాడ కూడా వున్నాయి.
- వచ్చే 5 ఏళ్ళలో మరో 4 జిల్లాల్లో (రంగారెడ్డి, మెదక్, నల్గొండ, ఖమ్మం) 1.65 లక్షల కనెక్షన్‌లు ఇస్తారు.
- కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, ఇన్నోర్, నెల్లూరు, తిరుపతి, తుమ్‌కూర్, అనంతాపూర్ గ్యాస్ పైప్‌లైన్

ఏర్పాటుకు ఎ.పి.గ్యాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ పథకాలు సిద్ధం చేసింది.

- రాజీవ్ ఆవాస్ యోజన కింద రూ.9000కోట్లతో 1500 మురికి వాడల్లో 2014 నాటికి గృహాలు, మౌలిక సదుపాయాలు కల్పన.
- టూరిజం ప్రగతి కోసం అదనంగా రూ.10కోట్ల నిధులు, రాష్ట్రవ్యాప్తంగా శిల్పారామాలు, ఇతర పర్యాటక కేంద్రాల ఏర్పాటు.

## సబ్సిడీ బియ్యం

- నవంబర్ మొదటి తేది నుండి పేదలకు ఒక్క రూపాయికే కిలో బియ్యం. 2.25 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం.
- మార్చి, 2012 నాటికి అందరికీ ఆధార్ కార్డ్స్ జారీకి కృషి.

## 'మీ సేవ'

- సాంకేతిక పరిజ్ఞానంతో మరింత వేగంగా, సులభంగా అందే ప్రభుత్వ సేవలు
- పారదర్శకత, పౌరుల ఉపయోగం, సేవా దృష్టి
- చిక్కులు లేకుండా, భూమి పత్రాలు, నివాస, ఆదాయ, ధృవీకరణ పత్రాలు, రిజిస్ట్రేషను పత్రాల జారీ
- డిజిటల్ సంతకాలు చేసిన, చట్టబద్ధమైన, సురక్షితంగా ముద్రించబడిన రెవెన్యూ ధృవీకరణ పత్రాలు కౌంటర్ వద్ద లేక కొరియర్ ద్వారా జారీ చేస్తారు.
- 'మీ సేవ'లో జారీ అయిన ధృవీకరణ పత్రాలను అన్‌లైన్‌లోనే సరిచూసుకోవచ్చు, కనుక అనధికారిక మార్పు చేర్పులకి అవకాశం వుండదు.
- రెండు జిల్లాలలో (చిత్తూరు, కృష్ణా) 300 కేంద్రాలలో కౌంటరు సేవలు

- దశలవారీగా అన్ని జిల్లాలకీ 'మీ సేవ' విస్తరణ క్రమంగా అందు బాటులోకి రానున్న మరికొన్ని సేవలు

## ఫీజు రీయింబర్స్‌మెంట్

- ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ, ఇ.బి.సి. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో తలెత్తిన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించింది. ఒకేసారి 4000కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి చొరవతో చెల్లింపులు జరిగాయి.

## మహిళలకు రిజర్వేషన్లు

మహిళలకు సాధికారత కల్పించే దిశగా ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంతో మహిళల జీవితాల్లో నూతన ఉత్తేజం చోటుచేసుకుంది. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించటం ఒక చారిత్రాత్మక నిర్ణయం.

## రైతు సేవలో... మహిళా ప్రగతిలో....

### పెద్దఎత్తున ప్రారంభం

3000 కోట్ల రూపాయలతో, 37 లక్షల మంది రైతులు, 84 లక్షల మంది మహిళలు ఈ సదస్సులు ద్వారా ప్రయోజనం పొందటం గొప్ప విషయమే. మొత్తం మీద 1.20 కోట్ల కుటుంబాలకు మేలు జరిగిందంటే దానికి కారణం ముఖ్యమంత్రి శ్రీ కిరణ్‌కుమార్‌రెడ్డి తీసుకున్న నిర్ణయమే.

### సదస్సులలో ప్రత్యేకతలు

రూ.1190 కోట్లతో 37లక్షల రైతు కుటుంబాలకు కార్యక్రమాలు అమలు

- పావలావడ్డీ కింద 9.6 లక్షల మంది రైతులకు రూ.73 కోట్లు పంపిణీ.
- 2010లో ఖరీఫ్‌పంటల బీమాపరిహారం 765కోట్లు చెల్లింపు
- ఖరీఫ్ పంట నష్టపోయిన 20లక్షల మంది రైతులకు రూ.352 కోట్లు వడ్డీ మాఫీ.
- రూ. 1745 కోట్లతో 84 లక్షల మహిళల కుటుంబాలకు కార్యక్రమాలు అమలు

## స్త్రీ నిధి

మహిళా సంఘ సభ్యులకు ప్రభుత్వం కల్పించిన అత్యంత ప్రయోజన కరమైన పథకం స్త్రీ నిధి పథకం. 1000కోట్లతో స్త్రీనిధి బ్యాంకును ఏర్పాటు చేశారు. ఈ బ్యాంకు ద్వారా స్వయం సహాయ సంఘ సభ్యులకు పావలా వడ్డీ పై రూ. 15 వేలు వరకు రుణం అందిస్తారు. అంతేకాక మహిళా సంఘ సభ్యులకురూ.275 కోట్లతో ప్రతి మండల కేంద్రాలలో స్త్రీ శక్తి భవనాలనుఏర్పాటు చేస్తారు.

## జె.యన్.యన్.యు.ఆర్.యం.

- జవహర్ లాల్ నెహ్రూ పట్టణ నవీకరణ పథకం కింద రూ.11,877 కోట్ల, వ్యయంతో చేపట్టిన 251 పథకాలను 2012 మార్చినాటికి రూ.10 వేల కోట్లతో రెండవ దశకు ప్రతిపాదనలు చేశారు.

## స్థానిక సంస్థలకు ప్రాధాన్యత

- స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు గౌరవ వేతన బకాయిలు రూ.32 కోట్లు విడుదలకు ఆదేశం.
- 7,565 పంచాయితీ కార్యదర్శుల పోస్టులను దశల వారీగా భర్తీ చేయడానికి అంగీకారం.
- పంచాయితీరాజ్ సంస్థలు వసూలు చేసే వృత్తి పన్ను వసూళ్ళను వారికే ఇవ్వడానికి అంగీకారం.

## రాజీవ్ యువకిరణాలు

- ఈ కార్యక్రమం క్రింద ఈ యేడాది చివరికల్లా లక్ష మందికి పైగా యువకులకు మూడేళ్లలో 15 లక్షల మంది యువకులకువివిధ రంగాలలో ఉపాధి కల్పన.

## యువజన సంక్షేమం

- స్వయం ఉపాధి క్రింద చిన్న తరహా పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించేందుకు యువతకు పావలా వడ్డీ మీద రుణాల ఏర్పాటు.
- యువతకు పలు అధునాతన సాంకేతిక విద్యలలో శిక్షణ ఇచ్చేందుకు, రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో శిక్షణా సంస్థల ఏర్పాటు చేయడం జరుగుతోంది.

## యస్.సి., యస్.టి. ల సంక్షేమం

- గిరిజనుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు, వారి సంస్కృతిని గౌరవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీరాజ్ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్ చట్టం కింద నిబంధలను రూపొందించి జి.వో.ఎమ్మెస్. నం. 66, పి.ఆర్.&ఆర్.డి. (మండల్1) డిపార్ట్‌మెంట్. తేది. 24.3.2011 ద్వారా అమలులోకి తెచ్చింది.

- వివిధ శాఖల్లో ఖాళీగా వున్న ఎస్.సి, ఎస్.టి బ్యాక్‌లాగ్ ఉద్యోగాలన్నింటినీ భర్తీ చేయటానికి ఆదేశాలు.
- ఎస్.సి. ఎస్.టి కాలనీలో ఉపాధి హామీ కింద రూ.1000 కోట్లతో మౌలిక సదుపాయాలు.
- కులాంతర వివాహప్రోత్సాహకమొత్తాన్ని రూ.10వేల నుంచి రూ.50 వేలకు ఇటీవలే పెంపు.
- బకాయిలు లేకుండా 26 లక్షల మంది ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలు, ఇ.బి.సి.లు విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లింపు.
- ఎస్.సి, ఎస్.టిలకు 1989 యాక్ట్‌ను అమలుపరచడానికి రాష్ట్ర స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని అంకితభావం గల కొత్త సభ్యులతో పునర్వ్యవస్థీకరించడం జరిగింది.
- విశాఖపట్నంలోని గిరిజన కార్పోరేషన్ ఉద్యోగాలను రూ.7.66 కోట్ల అదనపు ఖర్చు కాగల వేతన సవరణనురాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా మంజూరు చేయడం జరిగింది.
- రూ.1600 కోట్లతో ఎస్.సి., ఎస్.టిలకు పంపిణీ చేసిన భూముల అభివృద్ధికి 'ఇందిరాజలప్రభ' పథకం ప్రారంభం.లక్ష బోరుబావులతో 10 లక్షల ఎకరాలకు సాగునీరు.
- ఎస్‌సి, ఎస్‌టి, బిసి అభ్యర్థులకు ఉద్యోగాలలో వయో పరిమితి సడలింపునుమరో 5సంవత్సరాలు పొడిగింపు.

## బి.సి. సంక్షేమం

- బి.సి.లు మైనారిటీలు, వికలాంగులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను మరొక పదేళ్ళపాటు పొడిగింపు
- బి.సి. విద్యార్థుల కోసం రూ.600కోట్లతో 1000 హాస్టళ్ళ నిర్మాణం.
- ఎస్.సి.,ఎస్.టిలతో సహా బిసి అభ్యర్థులకు ఉద్యోగాలలో 5 సం

వత్సరాల వయోపరిమితి సడలింపును మరో ఐదేళ్ళు పొడిగింపు పొడిగింపు.

- బి.సి. సంక్షేమ శాఖలలో అదనంగా 154 పోస్టులు మంజూరు.

## మహిళా, శిశు సంక్షేమం

- 387 ప్రాజెక్టులలో 12.83 లక్షల మంది గర్భిణీ స్త్రీలు, బాలింతలు, 58.44 లక్షల మంది చిన్నారులకు పౌష్టికాహారం, ఆరోగ్య విద్య ఇమ్యునైజేషన్, మరియు ఇతర సేవలు అందిస్తున్నారు. ఇదికాక 18,06,855 మంది పిల్లలను ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేస్తున్నారు.
- అదనంగా మరో 10వేల అంగన్‌వాడి సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం 85,202అంగన్‌వాడీలు పనిచేస్తున్నాయి
- జనని స్కీము కింద గర్భిణీస్త్రీలకు నెలకు 5కేజీల బియ్యం, 1కిలో కందిపప్పు, 1కిలో ఉప్పు 10నెలల పాటు అందచేస్తారు.
- 48 కోట్ల రూపాయలతో 1,06,231 బాలికలకు జి.సి.పి.ఎస్. స్కీము కింద వివిధ పథకాలు అమలు
- 10.23కోట్ల రూపాయలతో 2జిల్లాల్లో ఇందిరాగాంధీ మైత్రివ సహయోగ్ యోజన కింద 10,537మంది గర్భిణీస్త్రీలకు లబ్ది
- సబల స్కీము కింద 1.25 కోట్ల రూపాయలతో 9 లక్షల మంది యుక్త వయస్సు అమ్మాయిలకు పౌష్టికాహారం ఏర్పాటు.

## వికలాంగుల సంక్షేమం

- వికలాంగులకు ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్‌ను ఐదేళ్ళ వయోపరిమితి సడలింపు మరో పదేళ్ళ పాటు పొడిగించడం జరిగింది.

- వికలాంగులను వివాహం చేసుకునేవారికి ఇచ్చే ఇన్సెంటివ్‌ను రూ.10 వేల నుంచి రూ.50 వేలకు పెంపు.
- వికలాంగులకు ఇచ్చే ఆర్థికసహాయం రూ.3 వేల నుంచి రూ.30 వేలకు పెంపు.

## మైనారిటీల సంక్షేమం

- మైనారిటీలకు 4% రిజర్వేషన్ కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి వుంది. రిజర్వేషన్లను మరో పదేళ్ళు పొడిగిస్తూ నిర్ణయం.
- రూ.2 వేల కోట్ల కార్యాచరణ పథకంతో హైదరాబాద్ పాతబస్తీని అభివృద్ధి చేస్తున్నాము.
- ప్రీ మెట్రిక్ మైనారిటీ వెల్ఫేర్ వసతి గృహాలలోని 3 నుండి 7వతరగతి విద్యార్థులకు డైట్ చార్జీలను నెలకు రూ.338 నుండి రూ.475కు, 8 నుండి 10వ తరగతి విద్యార్థులకు రూ.412 నుండి రూ.575కి పెంచుతూ జీవో ఎమ్మెస్. నం.117, మైనారిటీ వెల్ఫేర్ (ఎం.ఎఫ్.సి.) డిపార్ట్‌మెంట్. తేది.18.6.2011ను జారీ చేయడం జరిగింది.

## గ్రీన్ ఛానల్

అత్యంత ప్రాధాన్యత కలిగిన పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడానికి, అందుకు కావాల్సిన నిధులను జాప్యం లేకుండా విడుదల చేసేందుకు 'గ్రీన్ ఛానల్' అనే పథకాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారు. ఇలాంటి విప్లవాత్మకమైన పథకం దేశంలో మరెక్కడా లేదు. రైతులకు సబ్సిడీలు, పెన్షన్‌లు, అభయహస్తం, పావలావడ్డీ, మధ్యాహ్న భోజనం, వంటశాలలు, మందుల కొనుగోలు, గ్రామీణ పారిశుధ్యం, సంక్షేమశాఖ హాస్టళ్ళ డైట్ ఛార్జీలు, త్రాగునీరు, విద్యుత్ సరఫరా వంటి ముఖ్యమైన పథకాలు గ్రీన్ ఛానల్ పరిధిలోకి వస్తాయి.

## రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక కార్యక్రమాలు

| క్రమ సం | పథకం | సంఖ్య | వార్షిక వ్యయం (2010-11) |
|---|---|---|---|
| 1. | ఉచిత విద్యుత్ | 28 లక్షలు | రూ. 5270 |
| 2. | 1 రూ. కిలో బియ్యం | 2.26 కోట్ల కుటుంబాలు (1.9.2011 నుండి) | రూ.2,600 కోట్లు |
| 3. | ఇందిర జలప్రభ | 10లక్షల ఎకరాలు | రూ. 1600 కోట్లు |
| 4. | రాజీవ్ ఆరోగ్యశ్రీ | 11 లక్షల శస్త్ర చికిత్సలు (1.4.2007 నుండి) | రూ. 941 కోట్లు |
| 4. | గృహ పథకాలు | 52 లక్షలు (2004-10) | రూ. 1,800 కోట్లు |
| 5. | స్వయంసహాయక బృందాలు | 9.94 లక్షల బృందాలు | రూ. 7,700 కోట్లు |
| | బ్యాంకు అనుసంధానం (మహిళలు) | (1కోటి సభ్యుల)లక్ష్యం | రూ. 9,082 కోట్లు |
| 6. | పావలా వడ్డీ | | రూ. 439 కోట్లు |
| 7. | అభయహస్తం | 49.31 లక్షల సభ్యులు | రూ. 480 కోట్లు |
| 8. | జాతీయ ఉపాధి హామీ | 1.2 కోట్ల జాబ్‌కార్డులు | రూ. 6,000 కోట్లు |
| 9. | పెన్షన్లు | 72 లక్షలు | రూ. 2,100 కోట్లు |
| 10. | ఉపకార వేతనాలు | 27 లక్షలు | రూ. 3,500 కోట్లు |
| 11. | జలయజ్ఞం | 86 ప్రాజక్టులు | రూ. 12,000 కోట్లు |
| 12. | పంట ఋణాలు | | రూ. 44,000 కోట్లు |
| 13. | విత్తనాల సబ్సిడీ | 26.28 లక్షల క్వింటాళ్ళు | రూ. 400 కోట్లు |
| 14. | ఎరువుల సబ్సిడీ | 80 లక్షలమెట్రిక్ టన్నులు | రూ. 10,595 కోట్లు |
| 15. | ఋణ మాఫీ | | |
| | ఎ) భారత ప్రభుత్వం | 64 లక్షలు | రూ. 11,353 కోట్లు |
| | బి) రాష్ట్ర ప్రభుత్వం | 31 లక్షలు | రూ. 1,600 కోట్లు |

ప్రచురణ: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, హైదరాబాద్. Printed at: Caxton Offset, Hyderabad. Nov, 2011.